# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

శుక్రవారం, నవంబర్ 24, 2023 పేజీలు :




## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**-ఆరు గ్యారెంటీ పథకాలకు శ్రీకారం చుట్టడమే తరువాయి**

**-త్వరితగతిన గ్రామాల సమస్యల పరిష్కారం: సింగపురం ఇందిర**

**చిల్పూర్ మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర గడపగడపకు ప్రచారం**



**చిల్పూర్, నవంబర్ 23, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ఆరు గ్యారెంటీ పథకాలకు శ్రీకారం చుట్టడమే తరువాయని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సింగపురం ఇందిర అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమెకు చిన్న పెండ్యాల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇకముందు అలాంటి ఇబ్బందులు ఎదుర్కొనే ఓపిక తమకు లేదని, అందుకే కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టబోతున్నామని ప్రజలే బహాటంగా అంటున్నారని ఆమె అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది తప్ప ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆమె ఆరోపించారు. ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు అనేక సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తున్నట్లు ఆమె అన్నారు. చిన్న పెండ్యాల గ్రామంలో సరైన అంతర్గత రోడ్లు లేవని, సిసి రోడ్లు సరిగా లేవని, చిన్న పెండ్యాల నుండి పెద్ద పెండ్యాలకి వెళ్లే మధ్యలో వాగు పై వంతెన నిర్మాణం కావాలని స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఎన్ని మార్లు విన్నవించిన కనీసం పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఇందిర దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఇందిర కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ప్రతి సమస్యను తీర్చుతానని హామీ ఇచ్చారు. గ్రామాలలో సరైన రోడ్డు లేక బిఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు పడకల గదుల నిర్మాణం ఇప్పటికి జరగలేదని, -మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి బ్రహ్మారథం పడుతున్న ప్రజలు

**-ఊరురా డప్పు చప్పులు కోలాటాలతో స్వాగతం**

**హసన్‌పర్తి, నవంబర్ 23, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గంఎమ్మెల్యే అభ్యర్థి కె ఆర్ నాగరాజు హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని వంగపహాడ్ పెగడపల్లి, సీతానగరం, ముచ్చర్ల, గుండ్ల సింగారం, పల్లి వెలుపల, చింతగట్టు, భీమారం గ్రామాలలో -మిగతా 2లో



## ఈ ఎన్నికలు మన తలరాతలను మార్చే ఎన్నికలు

**-ఈ మాఫియ కుటుంబాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉంది**

**-వరంగల్ పశ్చిమలో ఎమ్మెల్యే ఏ ఒక్కరికైన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చాడ ?**

**-కార్నర్ మీటింగ్‌లో స్టార్ క్యాంపెయినర్ విజయశాంతి**





**హనుమకొండ, నవంబర్ 23, మనం న్యూస్ :** ప్రజాదీవన యాత్ర హన్మకొండ 6 వ డివిజన్ లో జిల్లా లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ఇల్లు (బొక్కల గడ్డ) నుండి ప్రారంభమై గొల్లవాడ, పత్తర్ ఫోడ్ గల్లి, పద్మశాలివాడ, ముదిరాజ్ వాడ, సయ్యద్ ముస్లిం గల్లి, ఖురేషి గల్లి, గోపి కృష్ణ అపార్ట్మెంట్స్ కిషన్‌పుర వద్ద ముగిసింది. పాద యాత్ర అనంతరం సాబీర్ హోటల్ సర్కిల్ వద్ద వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మద్దతుగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో విజయశాంతి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఎప్పుడైనా వరదలు వచ్చాయా ? ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అనుచరుల భూఆక్రమణల వల్లనే ఈరోజు వరదలు వచ్చాయి. వరదలు వచ్చినప్పుడు ఆర్థికంగా నష్టపోయిన బాధితులను కనీసం పరామర్శించాడా ? ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోని ఎమ్మెల్యే మనకు అవసరమా ? కేసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్ళు అయింది ఈ పదేల్లల్లో అందినకాడికి దోచుకుతిన్నాడు, ఈ పదేల్లల్లో మీరు ఎన్నో కష్ట నష్టాలు అనుభవించారు, చెరువులు ధరణి పేరుతో భూకబ్జాలు, పోడు భూములు, విచ్చల విడిగా బెల్ట్ షాప్ లకు పర్మిషన్ లు, డ్వాక్రా మహిళల డబ్బుల్లో ప్రాజెక్ట్ లలలో నాసిరకం పనులతో వేల కోట్ల రూపాయలు దోచుకతిన్నాడు. కేసిఆర్ పెట్టిన ప్రతి సంక్షేమ పథకంలోనూ కేసిఆర్ కు కమీషన్‌లే. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరు మీద వేల కోట్లు దోచుకున్నాడు కేసిఆర్ ఈ ప్రాజెక్టు వల్ల ఇక్కడ ఎవరూ లబ్ధి పొందలేదు. ఈ ప్రాజెక్టు కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి ఏటీఎం లా మారిపోయింది. ఇక కూతురు వస్తే లిక్కర్ స్కామ్ లో వేల కోట్ల స్కామ్ సూత్రధారి అయిన కవితను అరెస్ట్ చేయకుండా పాత్ర దారులను అరెస్ట్ చేసి చేతులు దులుపుకున్నారు. అమరుల ఆశయాలను తుంగలో తొక్కి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కమీషన్ల రూపంలో అక్రమంగా కోట్లాది రూపాయలు కూడబెట్టిండు, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ రెండు ఒకటే ఈ రెండు ఒక థాను ముక్కలే. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణాలో అభివృద్ధి అంత ఒక కేసిఆర్ కుటుంబానికే పరిమితమైంది, నీళ్ళు, నిధులు, నియమాకాలంటూ అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించింది, బిఆర్ఎస్ అవినీతి పాలనను అంతమొందించాలి, కెసిఆర్ కాలేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎత్తిపోసిన నీళ్లను వృధాగా గోదావరి లకు వదిలాడు తప్ప ఒక ఎకరానికి కూడా నీళ్లు అందించలేదు, తెలంగాణ ప్రజల నుంచి లక్ష కోట్లు దోచుకున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఇక్కడ ఎవరూ లబ్ధి పొందలేదు. ఈ ప్రాజెక్టు కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి ఏటీఎంలా మారిపోయింది. అందుకే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్ గ్యారంటీ స్కీం లను మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత లాంటి సంక్షేమ పతకాలను ఒక నెలలోపే అమలు చేస్తాం.ఏ ఆకాంక్షల కోసం అయితే మనం తెలంగాణా రాష్ట్రము కోసం కొట్లాడినమో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సహాకరమవు తుంది. తెలంగాణా రాష్ట్రము ఏర్పడ్డాక అవి నెరవేర లేదు. కాబట్టి ణా రాష్ట్రము ఇచ్చిన కాంగ్రెస్ -మిగతా 2లో

## ధర్మసాగర్ మండలంలో టిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్



**ధర్మసాగర్, నవంబర్ 23, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై ధర్మసాగర్ మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పరకాల కుమారస్వామి, ముప్పారం గ్రామానికి చెందిన వడ్డెర సంఘం సొసైటీ అధ్యక్షులు గొల్లేనా లింగయ్య కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది

## వర్ధన్నపేటలో బిజెపి జోరు



**వర్ధన్నపేట, నవంబర్ 23, మనం న్యూస్ :** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో బిజేపి అభ్యర్థి కొండేటి శ్రీధర్ గెలుపు కోసం నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా పాల్గొన్నారు. వర్ధన్నపేట బస్టాండ్ వద్ద జరిగిన మీటింగ్ లో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అధికారంలోకి రాగానే అభివృద్ధి చేసి చూపిస్తాం అని కొండేటి శ్రీధర్ పేర్కొన్నాడు.

## ఈ ఎన్నికలు మన తలరాతలను మార్చే ఎన్నికలు

**మొదటి పేజీ తరువాయి....** పార్టీ కి, ఇక్కడ వంగల్ పశ్చిమ కాంగ్రెస్ పార్టీ నాయిని రాజేందర్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపిస్తేనే మన కళలు సాకారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావు దాల్వి, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, టిపిసిసి ఉపాధ్యక్షురాలు బి శోభారాణి, డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పోరేటర్లు తోట వెంకన్న, , పోతుల శ్రీమాన్, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, డివిజన్ అధ్యక్షులు ఏ శివాజీ, తక్కలపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**మొదటి పేజీ తరువాయి...** ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు మహిళలు ప్రజలు బతుకమ్మ, బోనాలు, డబ్బు చప్పుల, కోలాటాలతో స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారి గ్యారంటీ లతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీకి రెండుసార్లు అవకాశం కల్పించారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు 500 కే గ్యాస్ సిలిండర్ మహిళలకు వివిధ సంక్షేమ పథకాలు ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి గడపగడపకు తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోకల లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగళ్ళపల్లి, ఆనందం, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుండి బీజేపీతో చేరిక



**పాలకుర్తి, నవంబర్ 23, మనం న్యూస్ :** నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, పాలకుర్తి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి లేగ రామ్మోహన్ రెడ్డి గెలుపు కోసం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను నుండి గురువారం దుంపల సంపత్ ఆధ్వర్యంలో వివిధ పార్టీ ఇళ్ల నాయకులు బిజెపిలో భారీగా చేరిన యువకులు. మండల కేంద్రంలో పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్, మండల ఉపాధ్యక్షులు చీదురాల హరికృష్ణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నుండి సుమారు 80 మంది పార్టీ మండల కార్యాలయంలో లేగ వెంకట్ రెడ్డి సమిక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అభ్యర్థి కుమారుడు లెగ వెంకటరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో దయాకర్ రావు 15 సంవత్సరాల నుండి పాలకుర్తిని అభివృద్ధి చేయలేక మాటలతో మాయ చేస్తున్నారని ఒకపక్క అనుచరుల భూ కబ్జాలు, కార్యకర్తల అరాచకత్వంతో నియంత పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. గతంలో లక్షల కోట్ల స్కాంలతో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తే ప్రజలు పాతాళంలో తొక్కారని ఇప్పుడు కాంగ్రెస్ ఓటు వేస్తే మళ్లీ అదే స్కాంలకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్టి సేల్ కన్వీనరు దారావత్ శ్రీను నాయక్, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్, వాసు నాయక్, కూడగండ్ల గిరిజన మోర్చా అధ్యక్షుడు గుగులోత్ లక్ష్మణ్ నాయక్, శ్రీను, యాకుబ్, గణేష్ నితిన్, శ్రీనివాస్, మహేష్ సంతోష్ భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ

# అధికారంలోకి రావడం ఖాయం

**మొదటి పేజీ తరువాయి....** అంతేగాక ఆయా గ్రామాలలో అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. గ్రామాలలో విద్యా, వైద్య, రవాణా సౌకర్యాల వంటివి కనీసం ఎందుకు కనిపించడం లేదని ఆమె ప్రశ్నించారు. కెసిఆర్ పాలనలో పది సంవత్సరాలు మాయమాటలతో కాలయాపన చేశారు తప్ప కనీసం ప్రజలకు సంబంధించిన సమస్యను ఏ ఒక్కటి కూడా పరిష్కరించిన పాపాన పోలేదని ఆమె దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ పథకాలను తక్షణమే అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని ఆమె అన్నారు. ఎన్నికల ముందు రైతు రుణమాఫీ ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటివరకు ఎంతమంది రైతులకు రుణమాఫీ చేశాడని సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. స్టేషన్ గన్పూర్ నియోజకవర్గ కేంద్రం లో ఇప్పటివరకు కనీసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదని తద్వారా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి డిగ్రీ చదవడానికి ఆర్థికపరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని ఆమె స్పష్టం చేశారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే రానున్న ఐదు సంవత్సరాలు నేను మీకోసం సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గడ్డమీద సురేష్, మామిడాల ఆదిరెడ్డి, ఇల్లందుల యాదగిరి, తాళ్లపల్లి ఎల్ఐసి బుచ్చయ్య ,తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, బంగ్లా సమ్మయ్య, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# మహాముత్తారం మండలంలో శీను బాబు ముమ్మర ప్రచారం



**కమాన్ పూర్ నవంబర్ 23 మనం న్యూస్ :** మంథని నియోజక వర్గం లో నీ మహ ముత్తారం మండలంలో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు శీను బాబు ముమ్మర ప్రచారం నిర్వహించారు. మహ ముత్తారం మండలంలోని జీలపల్లి, లింగాపూర్, పార్లపల్లి, మాదారం, లంబాడి పల్లి, కొర్లకుంట, గ్రామ లో ఎన్నికల ప్రచారంలో శీను బాబు పాల్గొన్నారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో శ్రీను బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలని అబద్ధపు హామీలతో మభ్యపెడుతుంది అని పేర్కొన్నారు.గడిచిన 10 సంవత్సరాల నుండి ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వకుండా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పది ఎండ్లు గడిపారు అన్నారు.చదువుకునే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు.ఒకవైపు రైతుబంధు ఇచ్చుకుంటూ మరోవైపు ఎరువులకు ,పుపుగు మందులకి అధిక రెట్లు పెంచి తరుగు పేరుతో రైతులని దోచుకుంటు న్నారనీ అన్నారు. ప్రశాంతంగా ఉన్న మంథని నియోజకవర్గ ప్రాంతాన్ని రౌడీ రాజ్యం లాగా మార్చాడు ప్రశ్నించిన వ్యక్తులని నడి రోడ్డు మీద హత్యలు చేస్తున్నారని అన్నారు.మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓటమి భయంతో భౌతిక దాడులు చేపిస్తున్నాడు ఒకసారి అవకాశం ఇచ్చి తప్పు చేసం మళ్ళీ అవకాశం ఇవ్వమని మి ముందుకు వస్తున్నాడు ప్రజలు ఆలోచించి నిర్ణయం తిస్కోవాలి అన్నారుప్రజల సంక్షేమ పార్టీ అంటే కాంగ్రెస్ పార్టీ కావున మీ ముందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను తీసుకొచ్చింది అమలు చేయడం ఖాయమని అన్నారు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకి క్లుప్తంగా వివరించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన కేవలం 100 రోజుల్లోనే ఆరోగ్యారెంటీ పథకాలను అమలులోకి తీసుకొచ్చి బడుగు బలహీన సంపన్న వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని తెలిపారు.ఈనెల 30వ తారీకు జరగనున్న ఎన్నికల్లో మన నాయకులు శ్రీధర్ బాబు చేతి గుర్తు మీద ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గడప గడపకు బిఆర్ఎస్ ప్రచారం



**వర్ధన్నపేట, నవంబర్ 23, మనం న్యూస్ :** వర్ధన్నపేట పట్టణం లోని 11వ డివిజన్ లో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గుర్తు చేస్తూ, నూతన మేనిఫెస్టో ద్వారా భవిష్యత్తులో అందబోయే సంక్షేమ పథకాలను నమూనా బ్యాలెట్ వివరిస్తూ వారి అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరీ రమేశ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించగలరని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్నమనేని మోహన్ రావు, మడిషెట్టి లక్ష్మణ్, సిలివేరు రాజు, రామగిరి ప్రశాంత్, తోట శ్రీనివాస్ పులి సత్యనారాయణ, బొంపెల్లి వెంకటేశ్వర రావు, ఆకుల కమలాకర్, చిదిరాల రమేష్, మైసా వీరేందర్, ఎడ్ల మల్లికార్జున్, మహమ్మద్ సొహెల్, బండి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరి కే మా పూర్తి మద్దతు

### -స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ న్యాయవాదులు




**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 23, మనం న్యూస్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన న్యాయవాదులు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ని స్టేషన్ ఘనపూర్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద కలిశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్ లీగల్ సెల్ ఇంచార్జి కనకం రమేష్ మాట్లాడుతూ కడియం శ్రీహరి కి సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిన కడియం శ్రీహరి ఈ ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయనకు శాసనసభ టికెట్ కేటాయించాలని వివిధ వర్గాల ప్రజలు కోరగా ఆయనకే అందించారని అయితే ఈ నియోజకవర్గంలో ఆయన చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ కళ్ళకు కట్టినట్లు కనపడుతున్నాయని రాష్ట్రంలోనే ఒక మచ్చలేని నాయకుడని అభివృద్ధి అంటే ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని కావున మరోసారి కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది నోముల నరేందర్ యాదవ్, మునిగాల రవీందర్, సాంబశివ రాజు, ఈగ మల్లేశం, మారపాక సృజన, అన్నపూర్ణ, చంద్రశేఖర్ శర్మ, కుమారి, వాంకుడోత్ మొగిలి, కార్తీక్, నీరటి రమేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడి పునఃనిర్మాణంకు భూమి పూజ

**లింగాల ఘనపురం, నవంబర్ 23, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని సాయిబాబా గుడి పునఃనిర్మాణం కొరకు గురువారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గుడి నిర్మాణాదాత, మాజీ జెడ్పిటిసి గంసాని రంజిత్ రెడ్డి హాజరు కాగా పండితుడు ఉమానాథ్ శర్మ వేద మంత్రాల మధ్య భూమిపూజా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాధం విజయమనోహర్, ఎంపిటిసి కేమిడి బిక్షపతి, గుడి నిర్మాణా కమిటి అధ్యక్షులు పులకరం నాగరాజు, కార్యదర్శి ఇట్టుకల భాస్కర్, గవ్వల మల్లేశం, ఇటుకల సత్యనారాయణ, గట్టగల్ల విష్ణు, ఎల్లయ్య, మేడ తిరుమల్, వేముల శ్రీనివాస్, తుడి వెంకటేష్, కుంటి భీమయ్య, ఆగయ్య, రాపోలు సమ్మయ్య, బోయిని చుక్కయ్య, బోయిని వెంకటేష్, శ్రీకాంత్, చందు, సాయిరాం, ఎండి గౌస్, గూటం నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## సింగపురం ఇందిరకు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు



**చిల్పూర్, నవంబర్ 23, మనం న్యూస్ :** చిల్పూర్ మండల పరిధిలోని చిన్న పెండ్యాల గ్రామంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర కి డప్పు వాయిద్యాలతో గ్రామ ప్రజలు భారీ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం లేదు, చిన్న పెండ్యాల నుండి పెద్ద పెండ్యాల కావాల్సినటువంటి ఫ్లైఓవర్ నిర్మాణం గురించి స్థానిక ఎమ్మెల్యే కి, ఎమ్మెల్సీ కి ఎన్ని వినతి పత్రాలు సమర్పించినా దానిపై ఇంతవరకు ఎలాంటి ఉత్తర్వులు జారీ కాలేదు, డబుల్ బెడ్రూం ఇల్లు కట్టేయలేదు, రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఊరు మధ్యలో ఉన్నటువంటి వైన్ షాపును ఊరవతల పెట్టాలని తద్వారా రాత్రి 7 దాటిన తర్వాత బయంకరమైనటువంటి పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు గ్రామ ప్రజలకు అందరికీ ధన్యవాదాలు ఈ పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో పేద మధ్య తరగతి ప్రజలకు చేసింది ఏమీ లేదు కేవలం బడా నాయకులకు, భూస్వాములకు, పెత్తందారులకు మధ్య భక్తులకే పట్టం కట్టింది ఈ కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ద్వారా ఏ క్రమంలో ఎకరాలు రైతులకు మిగిలేది ఏమీ లేదు వందల ఎకరాలు ఉన్నటువంటి భూసాములు మళ్లీ వంద ఎకరాలు భూమిని కొనుగోలు చేస్తున్నారు కానీ ఎకరం రెండు ఏకురాల రైతులు ఇప్పటివరకు కూడా ఒక ఎకరం కూడా దాఖలు లేవు. గ్రామాలలో విద్యా వైద్యాన్ని దూరం చేసి మద్యాన్ని అలవాటు చేసిన ఘనత కేసిఆర్కే దక్కుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ గ్రామ సమస్యలను తప్పకుండా నిర్వహిస్తానని కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీ పథకాలను కూడా అమలు చేస్తామని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షుడు, మండల ముఖ్య నాయకులు, పలు సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్ళు, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ శాఖ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మీ ఆశీర్వాదాన్ని గుర్తుంచుకుని మీకు మరింత సేవ చేస్తా






**-ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో మీకు సేవే చేసే భాగ్యం కలిగింది..**

**- రెండవ సారి ఎమ్మెల్యే గా వస్తున్న అండగా ఉండండి**

**- ఎనుమాముల మార్కెట్ లో ఈ రోజు మీ ఆశీర్వాదం కోసం వచ్చాను...**

**- కారు గుర్తుకు ఓటు వేసి నన్ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్నాను**

**వరంగల్, నవంబర్ 23, మనం న్యూస్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ ఎనమామల మార్కెట్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మార్కెట్ లో అన్ని వర్గాల ప్రజల నుండి ఎమ్మెల్యే నరేందర్ కు గొప్ప ఆశీర్వాదం లభించింది చాంబర్ ఆఫ్ కామర్స్, హమాలీలు, దాడువాయిలు, గుమస్తా కార్మికులు, పత్తి, మిర్చి వ్యాపారులు, చాటకూలి మహిళలు, ఇతర కార్మికులతో ఎమ్మెల్యే సమావేశమై ఓటు అభ్యర్థించారు. మార్కెట్ లో కలియతిరుగుతూ ప్రజలను కార్మికులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్, వ్యాపార వాణిజ్యాలు, వివిధ విభాగాల కార్మికులు ఎమ్మెల్యే నరేందర్ కుమద్దతు తెలిపి అభివృద్ధికి నోచుకోని ఓరుగల్లు తూర్పున ఎమ్మెల్యే నరేందర్ అభివృద్ధి చేసి తన మార్క్ ఉంచారని అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకుందామని కారు గుర్తుపై ఓటు వేసి నరేందర్ గెలుపులో భాగస్వామ్యం అవుతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇస్తే 4100 కోట్ల నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేశామన్నారు. రెండు సంవత్సరాలు కరోనాల పోయిందని మిగతా మూడు సంవత్సరాల్లో 1250 కోట్లతో 24 అంతస్తుల హాస్పిటల్ నిర్మిస్తున్నామని, నూతన బస్ స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నూతన కలెక్టరేట్, జిల్లా కేంద్రం, ఏడు గురుకుల పాఠశాలలు, ప్రధాన రహదారులు, అంతర్గత సిసి రోడ్లు ఇలా గొప్పగా అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గంలో ఇన్నర్ రింగ్ రోడ్డు తీసుకొచ్చాం రాబోవు రోజుల్లో రింగ్ రోడ్డు చుట్టూ కంపెనీలు నెలకొల్పే విధంగా తాము ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని యువతకు ఉపాధి అవకాశం కల్పిస్తామన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ వారికి స్థలం, నిధులు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. పోయిన ఎన్నికల్లో ఛాంబర్ ఆఫ్ కామర్స్, వ్యాపార వాణిజ్య, అన్ని విభాగాల కార్మికులు ముకుమ్మడిగా తనకు మద్దతు తెలిపి తనను ఆశీర్వదించి గెలిపించారని నేడు అదే విధంగా ముక్తకంఠంతో వారందరు తనకు మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టోలో రైతులకు రైతుబంధు 16 వేలకు పెంచుతున్నారు, మహిళలకు సౌభాగ్య లక్ష్మి ద్వారా మూడు వేల అభివృద్ధి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 400 కి గ్యాస్ ప్రతీ కార్మికుడికి బీమా వైద్యం చేయించుకోవడానికి 15 లక్షల వెసులుబాటు, ఆసరా పెన్షన్ 2 వేలు నుండి 5వేలు వికలాంగుల పెన్షన్ 4 వేలు నుండి 6 వేలు ఇలా అన్ని వర్గాలను ఆదుకునే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 22 వందల డబల్ బెడ్ రూమ్స్, ప్రభుత్వ పథకమైన గృహలక్ష్మి దళిత బంధు బీసీ బందు మైనారిటీ బంధు ఇలా అన్నిట్లో నిరుపేదలైన కార్మికులకు ప్రజలకు అందిస్తామన్నారు. ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా తాను పనిచేస్తానని ఒక నిరుపేద బిడ్డగా లారీ డ్రైవర్ కొడుకుగా 500 రూపాయల నౌకరితో ప్రారంభమైన తన ప్రస్థానం నేడు అంచలంచలుగా కష్టపడి ఎదిగి ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ఉన్నానని రాబోవు ఎన్నికల్లో మీ పూర్తి మద్దతిచ్చి మరోమారు తనను ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాల్సిందిగా ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష కార్యవర్గం, మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ బృందం, కామర్స్ పెద్దలు వ్యాపార వాణిజ్యాలు, అన్ని విభాగాల కార్మికులు, మహిళలు రైతులు హాజరయ్యారు

## ఉపాధ్యక్షునిగా కడారి ఆదాం



**భీమదేవరపల్లి, నవంబర్ 23, మనం న్యూస్ :** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో గురువారం రోజున ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన ఎం సునిల్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సహాయ ఎన్నికల అధికారిగా సంఘ ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక జరుపగా కడారి ఆదాం ముత్తారం ఉపాధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు కూన కనుకయ్య, మారుపాటి జయపాల్ రెడ్డి, కంకల భాగ్య, కంది రవీందర్ రెడ్డి, అంబాల రాములు, బేల కనుకమ్మ, గజ్జి వీరయ్య, ఈర్ల మూగయ్య, బొల్లపెల్లి వీరన్న, కర్రె మహేందర్, మండ శ్రీనివాస్, గుగులోతు బాషు, చెవ్వల్ల బుచ్చయ్య, సంఘ జనరల్ మేనేజర్ ఎం రాం రెడ్డి పాల్గొనడం జరిగినది.

## మృతుని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం

**-అందించిన బిజెపి అభ్యర్థి ఆరుట్ల దశమంత రెడ్డి**



**నర్మెట్ట, నవంబర్ 23, మనం న్యూస్ :** మండలంలోని రామచంద్ర తండాకు చెందిన బిజెపి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి భూక్య సాయికుమార్ తండ్రి భూక్య గేమియా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందగా విషయం తెలుసుకున్న బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ధారావత్ రాజు నాయక్ బిజెపి అభ్యర్థి దశమంత రెడ్డి సోదరుడు ఆరుట్ల లోకమంతా రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధారావత్ వినోద్ జహంగీర్ పోలు రాజు మాలోత్ నగేష్ నరేష్ పాతూరు నారాయణరెడ్డి అశోక్ అనిల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లా గెలుపుకు సిద్ధుల గుట్టకు కాలినడక



**బచ్చన్నపేట, నవంబర్ 23, మనం న్యూస్ :** కేసీఆర్ సూచించిన జనగామ నియోజకవర్గ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి బారి మెజారిటీతో గెలవాలని బచ్చన్నపేట మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కరుడుగట్టిన కార్యకర్తలు కొడవటూరు సిద్దేశ్వర స్వామి గుడికి కాలినడకతో వెళ్లి ఆ దేవుణ్ణి ఆరాధించారు. గురువారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పురపు సిద్ధారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో 50 మందికి పైగా వెళ్లి పల్లా గెలుపుతో పాటు కేసీఆర్ ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి గా చూడాలనే మా కోరికను పూజలు నిర్వహించామని తెలిపారు. పాదయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు వేముల లక్ష్మణ్ గౌడ్, రామాంజనేయులు, సిద్దిరాములు, శివకుమార్, క్రాంతి, సంపత్, శ్రీనివాస్, శివ కుమార్, ఆగయ్య, మల్లారెడ్డి, ఉమెంతల మహిపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి, రంజిత, శ్రీకాంత్, రాకేష్, సురేష్, రఘుపతి, రామ చెంద్రయ్య,ప్రభాకర్, కృష్టారెడ్డి, లింగారెడ్డి, కృష్ణ,భరత్ కుమార్, భిక్షపతి, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మా అమ్మను ఆశీర్వదించి గెలిపించండి





**-కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర గెలుపుకోసం కుమార్తేలు బైక్ ర్యాలీ**

**-భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు**

**లింగాల ఘనపురం, నవంబర్ 23, మనం న్యూస్ :** కాంగ్రెస్ అభ్యర్థి మా అమ్మ ఇందిర ను అందరించి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గేలిపించాలని అభ్యర్థి కుమార్తెలు సింగపురం అలేఖ్య, అర్పిత ప్రజలను కోరారు గురువారం మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర కూతుర్లు అలేఖ్య, ఆర్పిత హాజరై ర్యాలీని ప్రారంభించారు అంతరం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను పదేళ్లయినా అమలు చేయలేదన్నారు, ప్రజలు నమ్మి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ చేతిలో పెడితే అప్పుల పాలు చేశాడన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును బడుగు బలహీన వర్గాలకు చేయూతను అందించే కాంగ్రెస్ పార్టీకి వేయాలన్నారు, ప్రజాసేవ చేయడానికి వచ్చిన ఇందిర ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి నరసింహులు (శివకుమార్), రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు బస్వాగాని అనిల్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంపత్, జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, మండల కోర్డినేటర్ బి సదానందం, భీమరాజు, ప్రచారకార్యదర్శి నీలం మోహన్, నాగరాజు, పసునూరు ఉపేందర్, నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలి

**-పాలకుర్తి రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్**



**పాలకుర్తి, నవంబర్ 23, మనం న్యూస్ :** ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలని పాలకుర్తి నియోజకవర్గ ఎన్నికల అధికారి రోహిత్ సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అభ్యర్థులు ప్రచార రథాలను తిప్పడంలో సమయ పాలన పాటించాలని, సభలు, సమావేశాలు ఎన్నికల నియమావళికి లోబడి నిర్వహించాలని లేని యెడల ఎన్నికల ప్రవర్తనా నియమావళి కింద కేసులు నమోదు చేస్తామని అన్నారు. నియోజకవర్గంలోని 294 పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన (ఈవీఎం) ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ సాంకేతిక ప్రక్రియను వేగవంతం చేశామని రోహిత్ సింగ్ తెలిపారు. 36 మంది సెక్టార్ అదికారుల పర్యావరణలో ఈవిఎం ల సాంకేతిక ప్రక్రియ కొనసాగుతుందని పోటీలో ఉన్న అభ్యర్థుల బ్యాలెట్ పేపర్ పొందుపరిచే ప్రక్రియ పూర్తయినదని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్ష నిర్వహించామని అభ్యంతరాలు లేవని తెలిపారు. మాక్ పోలింగ్ నిర్వహించామని తెలిపారు. ఈ నెల 24,25 తేదీలలో ఓపిఓ లో శిక్షణ కార్యక్రమం ఉంటుదని 29 వ తేదీ రాత్రి వరకు ఎన్నికల సామాగ్రి,ఈవిఎం లను పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. 30 వ తేదీ ఉదయం 5:30 గంటల కు పోలింగ్ కేంద్రాలలో మాక్ పోలింగ్ నిర్వహించి 7:00 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఓటింగ్ ముగిసిన తర్వాత ఈవిఎం లను ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూములలో భద్రపరిచి ఒకటవ తేదీన జిల్లా కు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కొనసాగుతోందని తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు ఇంటి దగ్గరనే ఓటువేసే సదుపాయం కల్పించామని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వికలాంగులు, వృద్ధులు ఇంటి దగ్గర కు వచ్చిన పోలింగ్ సిబ్బంది వద్దనే ఓటు హక్కు వినియోగించుకోవాలని లేని యెడల ఓటు రద్దవుతుందని, వారు పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసే అవకాశం కోల్పోతారని తెలిపారు. ఈ సమావేశంలో మండల తహశీల్దార్ వెంకటేశం, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో వచ్చేది ఇందిరామరాజ్యం

**-కాంగ్రెస్ పార్టీ స్టార్ కంపైనర్ విజయశాంతి**



**హసన్‌పర్తి, నవంబర్ 23, మనం న్యూస్ :** తెలంగాణలో ఏర్పడేది కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యమని కాంగ్రెస్ పార్టీ స్టార్ కాంపైనర్ విజయశాంతి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటో డివిజన్ గుండ్ల సింగారంలో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని సీఎం కెసిఆర్ కుటుంబంతోపాటు మంత్రులు ఎమ్మెల్యేలు దోచుకొని దాచుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలకు, నిరుద్యోగులకు, రైతులకు ,ఎలాంటి అభివృద్ధి చేయలేదని సీఎం కెసిఆర్ పై మండిపడ్డారు. ముఖ్యమంత్రి తన కుటుంబ సభ్యులు మాత్రమే లక్షల కోట్లు సంపాదించాలని నిరుపేదల పేదలుగానే ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే రైతులకు పేదలకు మహిళలకు నిరుద్యోగులకు విద్యార్థులకు ఎన్నో సంక్షేమ పథకాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో మేనిఫెస్టోలో పొందు పరిచారని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు గ్యాస్ సిలిండర్, మహిళలకు 2500, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, రైతులకు అదనంగా క్వింటాలకు 500 రూపాయలు లాంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి అన్ని వర్గాలను కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దోచుకుని దాచుకున్నాడని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశాడని మండిపడ్డారు. ప్రజలు వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు చేతి గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ఓటర్లను విజయశాంతి అభ్యర్థించారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతులు ఆగమాగం





**బచ్చన్నపేట, నవంబర్ 23, మనం న్యూస్ :** కాంగ్రెస్ కు ఓటస్తే రైతుల బతుకులు ఆగమాగమయితాయని జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో బాగంగా బచ్చన్నపేట మండలంలోని బసిరెడ్డి పల్లి, కొడవటూరు, కేసిరెడ్డి పల్లి, బోనకొల్లూరు గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా ముచ్చటగా మూడోసారి గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే అని పేద ప్రజలకు అండగా గులాబీ జెండా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ ఎన్నికల్లో గుజరాత్ నుంచి అమిత్ షా ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీ అమెరికా నుంచి ప్రియాంక గాంధీ, దొంగ నోట్ల దొంగ రేవంత్ రెడ్డి ఎందరు వచ్చి ఈ ప్రాంతంలో ప్రచారం చేసినా గెలిచేది బిఆర్ఎస్ యేనని తెలంగాణ రియల్ హీరో సీఎం కేసీఆర్ అని జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏ ప్రాంతానికి వెళ్లినా అన్ని వర్గాల ప్రజలు ఎదురొచ్చి ఘన స్వాగతంపలుకుతున్నారు. ప్రచారంలో పల్లా మహిళల కోలాటాలు, కళాకారులతో ఆ డుతూ కార్యకర్తలను ఉత్తేజపరిచారు. కాంగ్రెసోళ్ళ కల్లబొల్లి మాటలు నమ్మవద్దని, 24 గంటల కరెంటా కావాల్నా.. మూడు గంటలా కరెంటు కావాల్నా.. ప్రజలారా ఒక్కసారి మిరే ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అసత్యపు వాగ్దానాలు బీఆర్ఎస్ పై అసత్యపు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పట్ల ప్రజలకు నమ్మకం విశ్వాసం లేదని అన్నారు. 9 ఏళ్ల కెసిఆర్ పాలనలో అభివృద్ధి సంక్షేమంతో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ దేనని అన్నారు. రోజురోజుకు ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరుగుతుందని కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలే విజయ తీరాలకు ప్రజలు ముందుకు తీసుకుపోతారని అన్నారు. అందుకోసమే ఈ రెండు రోజుల సమయం లోనే బచ్చన్నపేట మండలంలో జనగామ పట్టణంలో వివిధ పార్టీల నుండి 2000 పైగా కార్యకర్తలు చేరారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఊసరవెల్లి రంగులు మార్చే విధంగా రోజుకో పార్టీ లు మార్చే కొమ్మూరి ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో అర్థంకాని అయోమయ పరిస్థితి ఆయనదని అలాంటి ఆయనకు ఓటు వేసి మోసపోకూడదని, వేస్తే శూన్యం తప్ప ఏది ఉండదని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కేసీఆర్ ను దీవించే బాధ్యత మీదని అలాగే మీ భాగోగులను చూసుకునే బాధ్యత మాదన్నారు నన్ను జనగామ అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపించినచో బచ్చన్నపేట ను సుందరీ కరంగా అభివృద్ధియే లక్ష్యంగా వేగంగా పరిగెత్తిస్తానని,కొడవటూర్ కు దత్తత గ్రామం గా తీసుకొని 50 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తానని జనగామ బీఆర్ ఎస్ అభ్యర్థి పల్లా పేర్కొన్నారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు, కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు, పెండింగ్ లో ఉన్న బీడీ కార్మికుల పెన్షన్లు, ఆసరా పెన్షన్లు గెలిచిన మూడు నెలలలోపే అభివృద్ధి పనులు చేయడం జరుగు తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథ కాలకు ఆకర్శితులై కాంగ్రెస్, బీజేపీ నాయకులు, యువకులు భా రీగా చేరుతున్నారు. ఎన్నికలు మొత్తం ఏకపక్షంగా పోతుందని, ప్రజలందరూ కేసిఆర్ ఇంతకు ముందు చేసిన అనేక విష యాలు ప్రస్తవిస్తున్నారు. మ్యానిఫెస్టో పట్ల అందరూ హర్షం వ్య క్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన పథకాలు ఇతర రాష్టాల్లో అమలు చేయలేదని, కాబట్టే వాళ్ళ మీద ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. ఇంతకుముందు రూ. 200 ఉన్న పింఛన్ రూ. 2000కు సీఎం కెసిఆర్ చేశాడని, అలాంటి పింఛన్ ను కేసీఆర్ రూ. 5 వేలు పెంచబోతున్నారని, రైతుబంధు 16,000 కు పెంచడం జరుగుతుందని అన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద 18 ఏళ్లునిండిన వారం దరికీ రూ. 3000 వేల పింఛన్ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. వచ్చే నెల నుంచి రూ. 400 కే గ్యాస్ బండ వస్తుందని. ఇలా పింఛన్, గ్యాస్, సన్నబియ్యం అన్నీ సీఎం కేసీఆర్ సారే ఇస్తున్నారు. ఇయ్యాల ఇక్కడున్న దళితులు, అన్నదాతలు, పేద ఆర్థికాభివృద్ధికోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారనీ పేర్కొన్నారు. ఇవ్వాలా కాంగ్రెస్ చేసే అసత్య ప్రచారంను ప్రజలందరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రమణారెడ్డి, ఎంపీపీ నాగజ్యోతి కృష్ణంరాజు , సర్పంచుల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, నాయకులు బోడిగం చంద్రారెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, షబ్బీర్, నరేందర్ , బసి రెడ్డి పల్లి లో ఎంపీటీసీ నీల శైలజ రమేష్, మహేష్, రాజు, మల్లేశం, కొడవటూర్ లో సర్పంచ్ సతీష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మినలాపురం కనకయ్య, ఉప సర్పంచ్ రమేష్ , కేశిరెడ్డిపల్లి లో సర్పంచ్ మల్లవరం దివ్య అరవింద్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కాపర్తి హరిప్రసాద్, ఎంపీటీసీ కరుణాల వేణుగోపాల్, గ్రామ నాయకులు ఇమ్మడి జితేందర్ రెడ్డి, మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, బోన కొల్లూర్ లో సర్పంచ్ మీసా ఐలమల్లు, మీసా శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు చిక్కుడు రవీందర్, యూత్ అధ్యక్షుడు చిక్కుడు మధు, ఉపసర్పంచ్ చొప్పరి రాజు, మహిళలు బూత్ కమిటీ నాయకులు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**మొగుళ్ళపల్లి, నవం బర్ 23, మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో చిట్యాల సిఐ వేణుచందర్, స్థానిక ఎస్సై శ్రీధర్, టేకుమట్ల ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కలిసి గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన రహదారి వెంట పోలీసు అధికారులు, సిబ్బంది, సాయుధ పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడం కోసం, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కల్పించడం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఎన్నికల సమయంలో మద్యం, డబ్బు, ఏవిధమైన ప్రలోభాలకు లొంగకుండా భయభ్రాంతులకు గురి కాకుండా ప్రజలు తమ విలువైన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. మనకు భారతరాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వేరే ఇతర దేశాలలో లేదని కుల, మత, పేద, ధనిక అనే తేడాలేకుండా ఓటు హక్కు అనేది అందరికి సమానమన్నారు. ఓటు అనే పవిత్ర ఆయుధాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ సిఐ శ్రీనివాస్, సుమారు 400 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల ఎన్నికల ప్రచారం



**వాజేడు, నవంబర్ 23, మనం న్యూస్ :** భద్రాచలం నియోజకవర్గం వాజేడు మండల పరిధిలోగల మొరుమూరు గ్రామపంచాయతీ లో కొప్పుసూరు గ్రామంలో గురువారం బిఆర్ఎస్ కార్యకర్తలు సమావేశమై తమ అభ్యర్థి అయిన తెల్ల వెంకటరావు ను కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలతో సమావేశమై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూసం నరేష్ కుమార్, బత్తుల శ్రీనివాసరావు, పాయం శంకర్ దయాల్, గౌరారపు కోటేశ్వరరావు, కుర్సం రాంబాబు, గారాపు అనిల్ కుమార్, గారపు సారయ్య అచ్యుతరావు, రాజబాబు, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## కడియం సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక



**రఘునాథపల్లి, నవంబర్ 23, మనం న్యూస్ :** మండలంలోని వెల్ది గ్రామంలోని పలువురు యూత్ సభ్యులు ఎమ్మార్పీఎస్ నుండి పెద్దగోని యాదగిరిగౌడ్, గుర్రాల లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వెల్ది గ్రామంకు వచ్చిన కడియం శ్రీహరికి మద్దతు తెలుపుతూ గులాబీ కండువా కప్పుకున్నారు. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్దఎత్తున యువకులు బీఆర్ఎస్ లో చేరడం అభినందనీయమని అన్నారు. పార్టీలో చేరిన కొయ్యడ జాషువా, ముత్యాల క్లారల్ మార్క్స్, గుర్రాల అయ్యప్ప, సింగపురం పవన్ లను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పెద్దగోని యాదగిరిగౌడ్, మార్కెట్ డైరెక్టర్ నూనెముంతల యాకస్వామి, మాజీ సర్పంచ్ పెండ్లి మల్లా రెడ్డి, పెద్దగోని ఉప్పలయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ దున్నపోతుల సత్తయ్య, సీనియర్ నాయకులు రాసమల్ల కొమురయ్య, సింగపురం రవి, గుర్రాల లక్ష్మణ్, గాదేపాక యాదగిరి, పెద్దగోని రాజుగౌడ్, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల బాలరాజు, జీడికంటి శ్రీనివాస్, రాములు, నీలం రామంజనేయులు, పెద్దగోని రాకేష్, జీడికంటి స్వామి, కొయ్యడ స్వామి, భాస్కర్, రత్నం పాల్గొన్నారు

## హసన్‌పర్తి మండలంలో ప్రచారం చేసిన కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు



**హసన్‌పర్తి, నవంబర్ 23, మనం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు హసన్‌పర్తి మండలంలో గురువారం ముచ్చర్ల గుండ్ల సింగారం పలివెల్పుల భీమారం కార్పొరేషన్ డివిజన్లో పరిధిలో రోడ్ షో కొనసాగింది ఈ కార్యక్రమంలో జనం స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు వర్ధన్నపేట నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీతో తప్పకుండా గెలుస్తారు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



**కాటారం, నవంబర్ 23, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, యువ నాయకులు జక్కు రాకేష్ సమక్షంలో కాటారం మండలం శంకరంపల్లి గ్రామానికి చెందిన యాదవులు గురువారం సుమారు 150 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి బండము రాజమణి, నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు బుపెల్లి రాజు, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య రెడ్డి జగరి మహేష్, పోత సంతోష్, అత్కురి శంకర్, ఉప్పుల వెంకటేశ్, కుసుమ బానయ్య, రాజబాబు, జనగం నేత, కొండపర్తి మురారి, లక్ష్మీనారాయణ, కమిడి ప్రమోద్, తుల్సె గారి దేవేందర్ జనగాం సడవలి, బొర్రకుంట రాజయ్య చింతల సంపత్, జిముడా రాజేష్, సాగర్, సంతు, తోటి మనోహర్, కుసుమ నరేష్, వంగల రాజేంద్రచారి తదితరాలు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### పిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం నగేష్



**కాటారం, నవంబర్ 23, మనం న్యూస్ :** ఒక్కసారి అవకాశం ఇవ్వండి ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేస్తా మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, పిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం నగేష్ ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కాటారం మండల కేంద్రంతో పాటు ఇప్పలగూడెం గ్రామంలో ఇంటింటా ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కరపత్రాలు అందిస్తూ తనకు ఒక్క అవకాశం కల్పించి విజిల్ (ఈల) గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ స్వతంత్ర దేశ 75 సంవత్సరాల పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు దళారులకు కొమ్ము కాస్తూనే ఉన్నారని, అందువల్ల దేశ సంపద కొద్ది మంది చేతుల్లో ఉందని, తద్వారా పేదవాళ్లు మరింత పేదవాళ్లుగా అవుతున్నారని, ధనికులు ఇంకా ధనవంతులు అవుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వాల పాలకులు రాజ్యాంగం కల్పించిన కనీస సౌకర్యాలు కూడు, గుడ్డ, విద్య వైద్యం, కల్పించడం లేదని ఆరోపించారు. తనను ఆదరించి గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి భారత రాజ్యాంగం ద్వారా రావలసిన హక్కులు రిజర్వేషన్లు అన్ని వర్గాల ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. నాణ్యమైన రోడ్లతో పాటు రెవెన్యూ వ్యవస్థ, ప్రభుత్వ రంగ సంస్థలను సక్రమంగా నడిపిస్తామని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ఉంటూ పేదల పక్షాన పోరాటం చేస్తూ అందరికి న్యాయం చేస్తామని అన్నారు. నిజమైన అంబేద్కర్ వాదం గల బహుజన బిడ్డ అయిన తనను ఆశీర్వదించి విజిల్ (ఈల) గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు పాల్గొన్నారు

# తెలంగాణాలో బీసిల ఐక్యతతో రాజ్యాధికారం తేవాలి

**-పాలకుర్తి లో సునామీ పార్టీని గెలిపించుకుందాం**

**-పాలకుర్తి లో అభివృద్ధి కాదు అగ్రకులాల దోపిడి**

**-రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాలలో పార్టీ పోటీ చేస్తుంది**

**-ఆల్ ఇండియా బ్యాక్ వర్డ్ పీపుల్స్ పార్టీ అధ్యక్షులు, పాలకుర్తి అభ్యర్థి చీకటి భూపాల్ గౌడ్**



**పాలకుర్తి, నవంబర్ 23, మనం న్యూస్ :** తెలంగాణలో బీసీల రాజ్యాధికారం తెస్తామని, నియోజక వర్గంలో గెలిచేది సునామీ పార్టీ అని ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ పీపుల్స్ సునామీ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ అభ్యర్థి చీకటి భూపాల్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గౌడ సంఘం హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాలకుర్తిలో జరిగింది అభివృద్ధి కాదని అగ్రకులాల దోపిడీనే అని అన్నారు. దేశాన్ని మోడీ అమ్ముకుంటున్నాడని అన్ని రంగాలను ప్రైవేటు పరం చేస్తూ దేశాన్ని మరో శ్రీలంక పాకిస్తాన్ లాగా మార్చుతు న్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో కెసిఆర్ పాలన దొరల పాలనను తలపిస్తుందని, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ పరిపాలిస్తున్నాడని అన్నారు. తెలంగాణలో కెసిఆర్ చేసిన అభివృద్ధి శూన్యమని అభివృద్ధి కేసీఆర్ కుటుంబానికి మాత్రమే జరిగిందని దుయ్యబట్టారు. నీళ్లు ఇచ్చి అభివృద్ధి అంటూ, కరెంటు ఇచ్చి అభివృద్ధి అంటూ కరెంటు చార్జీలను పెంచుతున్నారని అన్నారు. తెలంగాణలో అగ్రకులాలు బీసీలను ఎన్నేళ్లు మోసం చేసి పరిపాలిస్తారని అణగారిన కులాలను అనగదొక్కుతున్నారని 13 శాతం ఉన్న అగ్రకులాలు దేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని అన్నారు. 80 శాతం ఉన్న మిగతా కులాల వారికి రాజకీయ రంగంలో ఉద్యోగ రంగాలలో అవకాశాలు లేకుండా చేస్తున్నారని అన్నారు. 76 సంవత్సరాలుగా దేశాన్ని రాష్ట్రాన్ని అగ్రకులాల వారే ఏలుతున్నారని బీసీలను మోసం చేసి అధికారం చేపడుతున్నారని అన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రజలకు కావాల్సింది ఉచితాలు కాదని, పథకాలు కాదని బీసీల రాజ్యాధికారమేనని బీసీల రాజ్యాధికారం కోసం సునామీ పార్టీ అహర్నిశలు పోరాడుతుందని అన్నారు. ఆల్ ఇండియా బ్యాక్ వర్డ్ పీపుల్స్ సునామీ పార్టీ అగ్రకులాల ఓట్లు అడగదని 52 శాతం ఉన్న మా బీసీల ఓట్ల అడుగుతామని, అధికారం సాధిస్తామని అన్నారు. 119 నియోజకవర్గాలలో ఎలక్షన్ కమిషన్ కామన్ గుర్తుగా పార్టీకి ఉంగరం గుర్తుని కేటాయించిందని ఉంగరం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆశీర్వదించి గెలిపించాలని పాలకుర్తి రూపురేఖలను మారుస్తానని పాలకుర్తిలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తానని అన్నారు. కొడకండ్ల రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉందని హైవే లాంటి రోడ్డు నిర్మాణం చేపడతారని అన్నారు. పాలకుర్తి ప్రాంతంతో సత్సంబంధాలు ఉన్నాయని గతంలో వరంగల్ పార్లమెంటు స్థానానికి పోటీ చేశానని పాలకుర్తి అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయడానికి అవకాశం వచ్చిన సమయంలో అప్పుడు ఇక్కడి అగ్రకుల సామాజిక వర్గం టికెట్టు రాకుండా చేసిందని అన్నారు. ఇప్పుడు పోటీలో ఉన్నానని బీసీలు అంతా ఏకమై గెలిపించాలని కోరారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కొయ్యాడి అశోక్ గౌడ్, పంజాల యాకన్న గౌడ్, ఎల్లగౌడ్ పాల్గొన్నారు.

## పర్వత సతీష్ కుమార్ నర్మెట్ట మండలంలో ఎన్నికల ప్రచారం



**నర్మెట్ట, నవంబర్ 23, మనం న్యూస్ :** భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి పర్వత సతీష్ కుమార్ నర్మెట్ట మండలంలోని వడ్లకొండ గానుగపాడు వెంకిర్యాల కన్నెబోయిన గూడెం కొడవటూరు కేసిరెడ్డిపల్లి వెల్దండ నర్మెట ఆరు గ్రామాలు తిరగడం జరిగింది ప్రతి గ్రామంలో రైతు యువజన పార్టీకి మద్దతు పలుకుతూ ఓటు వేసి గెలిపిస్తామని మద్దతు తెలపడం జరిగింది భారీ ఎత్తున మహిళలు పురుషులు పాల్గొని ప్రతిగామాన మా మద్దతు మీకు ఉంటుందని తెలిపారు వెంకిరాల గ్రామంలో యువత రైతు యోజన పార్టీకి మేము ఓటు వేసి గెలిపిస్తామని సుమారు 20 మంది కాలేజీ స్టూడెంట్స్ మద్దతు ఇస్తామని తెలపడం జరిగిందికార్యక్రమంలో భక్తుల రామ్ నర్సయ్య ఆది సంజీవ జోడి సంపత్ సుంక వెంకటేష్ హెూలీ ప్రసాద్ అక్కమ్మ సునీత చక్రి చక్రి రవి ప్రసాద్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో సీతంపేట నుంచి చేరికలు



**హసన్‌పర్తి, నవంబర్ 23, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీలోకి హసన్‌పర్తి మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నుండి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గురువారం కాంగ్రెస్ పార్టీలో కెఆర్ నాగరాజు సమక్షంలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోక లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జాడి రాజీవ్ గాంధీ, తోకల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెండో వార్డు సభ్యులు మోకానపల్లి జయమ్మ, ఐదో వార్డ్ సభ్యులు బొక్క హరిబాబు, పదో వార్డు సభ్యులు కొడాలి రాజేందర్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లా సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు



**బచ్చన్నపేట, నవంబర్ 23, మనం న్యూస్ :** జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో మండంలోని సాల్వపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండకింది సింగరయ్య గౌడ్ తన అనుచరులతో బిఆర్ఎస్ లో చేరారు. గురువారం పల్లా రాజేశ్వర్ రెడ్డి బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాలలో ప్రచార పర్యటనలో బాగంగా బసిరెడ్డి పల్లి గ్రామ దుర్గమ్మ సన్నిధిలో సింగరయ్య గౌడ్ సుమారు 50మందితో బిఆర్ఎస్ లో చేరారు. కేసీఆర్ సంక్షేమ పథకాలకు అకర్షితునాయ్యానని అన్నారు. 25సంవత్సరాలనుండి మూడు దాపాలుగా సాల్వపూర్ గ్రామ సర్పంచుగా వున్నానని కాంగ్రెస్ పార్టీలో గౌరవ నేడు గౌరవ మర్యాదలు కరువాయ్యాయని అన్నారు. వారితో పాటు బండకింది భాగ్యమ్మ, బొల్లారం రాజయ్య, కుంకునూరు అనసూయ, వల్లూరి కవిత, బోయిన నర్సమ్మ, ఏలికట్టే నర్సయ్య, మంజే నర్సింహులు బిఆర్ఎస్ లో చేరారు.